**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 05 ఫిబ్రవరి, 2022.

## ఎస్మా చట్ట ప్రయోగం లాంటి బెదిరింపు చర్యలు మానండి

పి.ఆర్.సి.పై ఒకవైపు మంత్రుల కమిటీలో చర్చలు సాగుతుండగా రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ అండ్ జియాలజీ విభాగం ఎస్మా చట్టాన్ని అమలు చేయడానికి పూనుకున్నట్లు ఈరోజు (ఫిబ్రవరి 5వ తేదీన) డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ఆదేశాలు జారీ చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది.

ఎస్మా చట్ట ప్రయోగం అంటే సమ్మెలో పాల్గొనే కార్మికులు, నాయకులను అరెస్టులు చేయడం, కోర్టులకు కూడా హాజరు పర్చకుండా జైలులో ఉంచడానికి ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయి. ఎస్మా చట్టం దుర్మార్గం. అత్యవసర సర్వీసుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏ విభాగంలోనైనా ఈ చట్టాన్ని ప్రయోగించవచ్చు. సామరస్యంగా జరుగుతున్న చర్చలకు ఇది విఘాతం కల్గిస్తుంది. ఇటువంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి.

పి.ఆర్.సి. విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశలో చర్చలు సాగించాలని సిపిఐ(ఎం) తరపున కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి